## వినియోగదారులు హక్కులను తెలుసుకోవాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రజల జీవన విధానంలో ప్రతిరోజు ఏదో ఒక వస్తువు కొనుగోలు చేస్తూ వినియోగిస్తున్నామని ఈ వినియోగంలో కొనుగోలుదారుడికి ఎదురైన సమస్యలు పరి ష్కారానికి గాను ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కుల చట్టాన్ని విధిగా తెలుసుకోవాలని టీడీపీ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం అధ్య క్షుడు, మొదలవలస రమేష్ కోరారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాలు సందర్భంగా, గురువారం స్థానిక ఫ్లైఓవర్ బ్రిడ్జి దిగువ మండల వినియోగదారుల ఫోరం నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా రాష్ట్ర జాతీయ వినియోగదారుల కోర్టుల సేవలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని వినియోగించు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ప్రొడక్షన్ కౌన్సిల్ మెంబర్ టి. ధనుంజయరావు ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు ఉద్యోగులపై సవరణ పిడుగు

- అయోమయంలో ఉపాధి హామీ కాంట్రాక్ట్ ఉద్యోగులు
- నిధుల కోతతో ఉద్యోగ భద్రతపై అనుమానాలు
- ఒకపక్క పని దినాల పెంపు
- మరోవైపు పనుల్లో కోత
- నడి వయసు ఉద్యోగుల జీవితాలతో చెలగాటం సరికాదంటున్న బడుగు జీవులు
- కష్ట జీవులకు ఉపాధి హామీ లేనట్లేనా..?



విశాలాంధ్ర-శ్రీకాకుళం: చేస్తున్న ఉద్యోగానికి భద్రత లేదు. అరకొర వేతనాలు... నిత్య దరిద్రం అన్న చందంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బడుగు ఉద్యోగుల జీవితాలు నేడు గాలిలో దీపాల్లా మినుకు మినుకుమంటున్నాయి. పల్లె నుండి ఎటువంటి జీవనోపాధి లేకుండా వలసలు వెళ్లే వారికి స్థానికంగా ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన భద్రత, ఆహార భద్రతను కల్పించేందుకు గానూ అట్టహాసంగా చట్టం ద్వారా అమల్లోకి 2005వ సంవత్సరంలో తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఆశయం శత శాతం సఫలీకృతం అయిందని చెప్పవచ్చు. ఈ చట్టం అమలులోకి రాకముందు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుండి ప్రజలు తమ జీవనోపాధికి బెంగుళూరు, కలకత్తా, చెన్నై, హైదరాబాద్, ముంబై వంటి ప్రాంతాలకు వలసలు వెళ్లి కూలి పనులు చేసుకుంటూ దుర్భరమైన జీవితాలు గడిపేవారు. తల్లిదండ్రులను, పిల్లలను గ్రామాల్లోనే ఉంచి వలసలు వెళ్లిన వీరు సంవత్సరానికి ఒకసారి గ్రామాలకు వచ్చి మళ్లీ జీవనోపాధి నిమిత్తం పనిచేసిన ప్రదేశాలకు తరలి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిన తరువాత వలసలు గణనీయంగా తగ్గడంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాల్లో ఘనమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నది ఎవరు కాదనలేని వాస్తవం. అదే సమయంలో గ్రామాల్లో జల వనరులు సమృద్ధిగా నిల్వ చేయడం వలన భూగర్భ జలమట్టాలు గణనీయమైన పెరిగాయి అన్నది కూడా వాస్తవమే. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా అంతర్గత రహదారులు, గ్రామాల్లో సిమెంట్ రహదారులు, కాలువలు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన భవనాల నిర్మాణం వంటి సుస్థిర వనరులు కల్పన ఉపాధి హామీ ద్వారా మాత్రమే సాధ్యమైంది. వీటితో పాటు ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధిని కల్పించిన ఘనత ఉపాధి హామీ చట్టానికి దక్కుతుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ప్రస్తుతం ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చడంతో పాటు విధి విధానాలను కూడా మార్చడంతో కర్షక జీవులకు ఉపాధి హామీ ప్రశ్నార్థకంగా మారడంతో పాటు ఉద్యోగులకు ఉద్యోగ భద్రతపై కూడా అనేక సందేహాలు, అభద్రతాభావం నెలకొన్నాయి.

- 50 రోజుల పని దినాల కల్పనా కష్టమే...

కాలానుగుణంగా మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆయా పథకాలు లేదా శాఖల విధి విధానాల్లో మార్పులు తీసుకురావడం మంచి పరిణామమే అయినప్పటికీ అవి క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఉండడం ఒకింత ఆందోళన కలిగించే విషయం. ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడం, చట్టంలో సవరణలు తేవడమే ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఇప్పటివరకు ఏడాదికి 100 రోజుల పని దినాలు ఉండగా ఇప్పుడు 125 రోజుల పని దినాలు ఉపాధిని కల్పిస్తామని పేర్కొన్నప్పటికీ చేపట్టే పనుల సంఖ్యలో కోత విధించడం, ఉపాధికి గ్యారెంటీ లేకపోవడం వంటి కారణాలవల్ల గ్రామీణ ప్రాంత ఉపాధి కూలీలకు 50 రోజులు కూడా ఉపాధిని చూపించలేని పరిస్థితులు ఏర్పడతాయి. నిధుల్లోనూ కోత విధించడం ఇందుకు మరో కారణంగా చెప్పుకోవచ్చు. గతంలో కేంద్రం 90 శాతం నిధులు సమకూరుస్తే రాష్ట్రం 10% నిధులు జోడించి ఉపాధి పనులకు కేటాయించేవారు. ప్రస్తుతం కేవలం 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం వాటాగా విడుదల చేసే పరిస్థితిలో నూతన చట్టం ద్వారా ఏర్పడ్డాయి మిగిలిన 40 శాతం నిధులను రాష్ట్రమే భరించాల్సి ఉంటుంది. రాష్ట్ర విభజన పుణ్యమా అని ప్రస్తుతం మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఈ పరిస్థితుల్లో 40శాతం నిధులు ఉపాధి హామీ పథకానికి కేటాయించడం అంటే దాదాపు అసాధ్యమని చెప్పుకోవచ్చు. ఈ నేపథ్యంలో ఉపాధి కూలీలు జాబ్ కార్డులు చూసుకోవడం తప్ప ఉపాధిని పొందే అవకాశాలు దాదాపు గగనంగా మారే పరిస్థితులు ఏర్పడతాయి అన్నది పరిశీలకుల మాట.

- ఉద్యోగుల భవితవ్యంపైన ప్రభావం...

ఉపాధి హామీ నూతన సవరణ చట్ట ప్రకారం ప్రస్తుతం ఈ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పరిస్థితి కూడా అగమ్య గోచరంగా మారే పరిస్థితులు ఏర్పడ్డాయి. 2005లో రాష్ట్రంలో ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిన తరువాత కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఏపీడీలు, హెచ్ఆర్ మేనేజర్లు, డిబిటి మేనేజర్లు, ప్లాంటేషన్ మేనేజర్లు, సూపర్వైజర్లు, ఏపీవోలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, బేర్ ఫుడ్ టెక్నీషియన్లు జిల్లాలో సుమారు 500 మంది వరకు విధులు నిర్వహిస్తున్నారు. వీరు కాక మరో 900 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు అదనం. చట్టంలో సవరణలు, మారిన నిబంధనలు, తగ్గిన పనులు పరిమితి, నిధుల కోత వంటివి ఉద్యోగుల భవితవ్యంపై తీవ్ర ప్రభావం చూపించనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు తొమ్మిది వేలమంది ఉద్యోగులు ఉపాధి పథకంలో విధులు నిర్వహిస్తుండగా వీరందరూ అయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ సెలెక్ట్ కమిటీ (డీఎస్సీ) ద్వారా వ్రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు, కౌన్సిలింగ్, అనంతరం రిజర్వేషన్ల ప్రాతిపదికన నియమితులు అయిన వారే కావడం గమనార్హం. అయినప్పటికీ వీరెవరికి నేటికీ ఉద్యోగ భద్రత గాని ఆరోగ్య భీమా వంటి వసతులు లేకపోవడం ఒక విధంగా కార్మిక హక్కులను ఉల్లంఘించడమే అవుతుంది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుండగా, న్యాయస్థానాలు కూడా అదే విధమైన తీర్పులు ఇస్తున్నప్పటికీ ఉపాధి హామీ ఉద్యోగులకు మాత్రం ఈ తీర్పులు లేదా ఆదేశాలు నేటికీ వర్తింపజేయకపోవడం అధికారుల అలసత్వానికి, మానవ హక్కుల ఉల్లంఘనకు నిదర్శనంగా ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సవరించిన చట్టం పుణ్యమా అని ఉద్యోగుల సంఖ్య కుదించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో కొంతమంది ఉద్యోగులు వేటుకు గురవుతారు అన్న ఆందోళన వారిలో నెలకొంది. ఉరుము ఉరిమి మంగళం పై పడినట్లు పథకం పేరు మార్పు, నిధుల కోత కారణంగా మధ్య వయసులో తమ బ్రతుకుతెరువు కోల్పోయేందుకు కారణం అవుతోందని, తమకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాల్సిన అవశ్యకత ప్రభుత్వాలపైనే ఉందని వారు డిమాండ్ చేస్తున్నారు.

## బంటుపల్లిలో మినరల్ వాటర్ ప్లాంట్

విశాలాంధ్ర-రణస్థలం: మండలం బంటుపల్లి పంచాయతీ నడుకుదిటి పాలెంలో డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ వారి సీఎస్ఆర్ ఆక్టివిటీస్‌లో భాగంగా మినరల్ వాటర్ ప్లాంట్ (ఆర్ఓ)ను

గురువారం సర్పంచ్ రజనీతో కలిసి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పరిశ్రమలు సామాజిక బాధ్యత క్రింద గ్రామాల్లో ఇటువంటి ఆర్ఓ వాటర్ ప్లాంట్ లను నిర్మించడానికి ముందుకు రావలసిన అవసరం ఉందని, ఈ సందర్భంగా రెడ్డిస్ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియజేసారు.

## సక్రమంగా సేవలందించాలి

విశాలాంధ్ర-పలాస: అంగన్వాడి కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు సక్రమంగా సేవలు అందించాలని కాశీబుగ్గ ఐసిడిఎస్ పిఓ కె.పార్వతి అన్నారు. గురువారం కాశీబుగ్గ ఐసిడిఎస్ కార్యాలయంలో సెక్టార్ పరిధి అంగన్వాడీ కార్యకర్తలక ఫైవ్ జి సెల్ ఫోన్లు అందజేశారు. ఈ

సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రభుత్వం 5జి సెల్ ఫోన్లను అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ సిబ్బంది లబ్ధిదారులకు సకాలంలో పౌష్టికాహారం పంపిణీ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాశీబుగ్గ సెక్టార్ సూపర్వైజర్ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సైకిల్ స్టాండ్ ఏర్పాటు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం వల్లేవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సైకిల్ పెట్టుకోవడానికి వసతులు లేక ఇబ్బంది పడుతుండేవారు. ఈ విషయం తెలుసుకున్న మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,పూర్వ విద్యార్థులు రూ.25వేలు ఆర్థిక సహాయంతో సైకిల్ షెడ్ నిర్మించి పాఠశాల విద్యార్థులకు సమస్య పరిష్కరించారు. ఈ నిర్మాణానికి టెక్కలి పట్టణానికి చెందిన

వ్యాపారవేత్తలు కోరాడ రాంప్రసాద్ 10 వేల రూపాయలు, తర్లన నారాయణమూర్తి 5 వేలరూపాయలు, కోటబొమ్మాళి ఆర్ఎస్ కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ వారణాసి సాయి కిషోర్ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అలాగే 1995-96 విద్యా సంవత్సరంలోఈ పాఠశాల లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆ షెడ్ కు సిమెంట్ గచ్చు వేయించారు. అదేవిదంగా గోవిందపురం గ్రామానికి చెందిన రేయ్యి. నీలకంఠేశ్వరరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్లే వలస, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు వల్లే వలస, గోవిందపురం విద్యార్థులకు సుమారు పదివేల రూపాయల విలువగల ఐడి కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాస్టర్, సెక్రటరీ గేదెల శివారెడ్డి,ఆర్థిక కార్యదర్శి ఇప్పిల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి

### డీఎంహెచ్ఓ డా. కె.అనిత

విశాలాంధ్ర-లావేరు: ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ కె.అనిత అన్నారు. డాక్టర్ రెడ్డీస్ వారి ఆర్థిక సహకారంతో ఆధునికరించిన లావేరు మండలం మురపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను డా కె అనిత, మరియు డాక్టర్ రెడ్డీస్

ఫౌండేషన్ డైరెక్టర్-హెల్త్ సత్తి శ్రీనివాస్ కలిసి పునఃప్రారంభించారు. పిహెచ్‌సిలను సుందరీకరణ చేసి, అన్ని ఆధునిక సౌకర్యాలతో, డాక్టర్ రెడ్డీస్ వారు అభివృద్ధి చేసారని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్-హెల్త్ సత్తి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఇదే స్థాయిలో ఆధునికరీం చామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ అసోసియేట్ డైరెక్టర్ విఆర్ జోగారావు, మెడికల్ ఆఫీసర్ కె జగదీశ్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిబ్బంది సురేష్, నవీన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ షార్ట్‌పుట్ కిట్ పంపిణీ

విశాలాంధ్ర-హిరమండలం: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినం సందర్భంగా గురువారం హిరమండలం మేజర్ పంచాయతీ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వాలీబాల్ నెట్, షార్ట్ ఫుట్ బాల్‌ను హిరమండలం టిడిపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ పోతురాజు శ్రీధర్ అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉంగరాలు రాజు, బొత్స శ్రీనివాస్, ఎం.శ్రీను యువత తదితరులు ఉన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి

### - సీపీఐ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: ప్రభుత్వ నూతన వైద్య కళాశాలలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానాన్ని అమలు చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా ప్రమాదకరమైనదని, దాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే.సాయికుమార్‌లు డిమాండ్ చేశారు. స్థానిక రామలక్ష్మణ జంక్షన్ వద్ద గురువారం ధర్నా నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల లు ప్రైవేటీకరణ విధానం విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, పేద మధ్య తరగతి వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతుందన్నారు. రాజ్యాంగం లోని మౌలిక సూత్రాలకు విరుద్ధమై సామాజిక వర్గాల అభ్యున్నతికి భంగం కలిగించే చర్యగా రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నెంబర్ 590 ని జారీ చేయడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం కొత్తగా 17 వైద్య కళాశాలలు ఏర్పాటుతో రాష్ట్రంలో వైద్య సీట్ల సంఖ్య పెరుగుతుందని, వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశించడం జరిగిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 590 పేరుతో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి జీవో నెంబర్ 590 తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అన్నాజీ, వసంతరావు, ఏఐవైఎఫ్ నాయకులు వై.వేణు, మహేష్, కిషోర్, రామోజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు చరవాణీలు పంపిణీ

విశాలాంధ్ర-కవిటి: ఇచ్ఛాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కవిటి, ఇచ్ఛాపురం, ఇచ్ఛాపురం అర్బన్ పరిధిలోని పని చేస్తున్న కార్యకర్తలకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ గురువారం తన క్యాంపు

కార్యాలయం రామయ్యపుట్టుగలో చరవాణీలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలకు మెరుగైన సేవలందించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటితరానికి దార్శనికత ఆచార్య సచ్చిదానందమూర్తి జీవితం

### - ఒడిస్సా గవర్నర్ డా. కంభంపాటి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: తాత్విక విశ్లేషకులు, విలువులు పంచిన మహానీయులు, విజ్ఞాన దార్శినికులు ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి ఇచ్చిన సందేశాలు, చేసిన రచనలు నేటి తరానికి మార్గదర్శకమని ఒడిస్సా రాష్ట్ర గవర్నర్ డా. కంభంపాటి హరిబాబు కొనియాడారు. 'ద రోల్ ఆఫ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ (ఐకెసి) ఇన్ ఇండియన్ కల్చర్ అండ్ రెలిజియన్: ఫెర్స్‌ఫెక్టివ్స్ ఆఫ్ కె.ఎస్.మూర్తి' అనే అంశంపై డా. బీఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ నిర్వహిస్తున్న రెండురోజుల జాతీయ సెమినార్ గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక, సామాజిక, తాత్విక వికాసానికి వేదాంతం, బుద్ధిజం, బాధ్యతతో కూడిన విజ్ఞానం ఎంతో అవసరమని ఆచార్య మూర్తి బోధించేవార న్నారు. వైస్-ఛాన్సలర్, ఛాన్సలర్, యూజీసీ వైస్-ఛైర్మన్, ప్రపంచ ఫిలసాఫికల్ సొసైటీ ఉపాధ్యక్షునిగా సేవలందించి పరిపాలనాదక్షునిగా కూడా పేరుగాంచారని గవర్నర్ కొనియాడారు. విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ పూర్వ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ అధ్యాపకుడు, విద్యార్థి మధ్య సత్యాన్వేషణ బంధం ఉండాలని ఆచార్య సచ్చిదానందమూర్తి పదేపదే ప్రస్తావించేవారన్నారు. డా. సచ్చిదానందమూర్తిపై ప్రచురించిన

ప్రత్యేక సంకలనాన్ని అతిథిలు ఈ ప్రారంభ సమావేశంలో ఆవిష్కరించారు. వర్శిటీ తరుపున అతిథిలందరికీ శాలువతో సత్కరించి జ్ఞాపికను వీసీ అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ ఫిలాసాఫికల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆచార్య ఎస్.పన్నీర్సెల్వం(మద్రాస్ యూనివర్శిటీ), బరంపురం యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య గీతాంజలి దాస్, డా. బీఆర్ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని, వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.అడ్డయ్య, ఐఐఐటి డైరెక్టర్ డా. కె.వి.జి.డి.బాలజీ, డా. ఎన్.సూర్యనారాయణ, ఆచార్య కృష్ణయ్య, ఆచార్య కొత్త సచ్చిదానంద అధ్యయన కేంద్రం డైరెక్టర్ డా. ఎన్.సంతోష్ రంగనాథ్, యూనివర్శిటీ ఆఫ్ కళ్యాణి పూర్వ వీసీ ఆచార్య దిలీప్ కుమార్ మహంతా (కలకత్తా), ఆచార్య గణేష్ ప్రసాద దాస్, ఆచార్య బి.సాంబశివరావు, ఆచార్య ఆభా సింగ్, ఆచార్య బీమా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-మందస: మండల కేంద్రం మందస మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న చెత్త సంపద కేంద్రం వద్ద ప్రజలు మొక్కలు పెంపకానికి ఎరువులు వాడేందుకు ఎరువులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని పంచాయతీ కార్యదర్శి బమ్మిడి నవీన్ కుమార్ తెలిపారు. గురువారం చెత్త సంపద కేంద్రం అభివృద్ధిని పరిశీలించారు. పంచాయతీలో

ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు ట్రాలీ రిక్షాల ద్వారా పొడి చెత్త తడి చెత్తలను సేకరిస్తున్నారని వీటిని వేరుచేసి వర్మి కంపోస్ట్ కు తరలించడానికి పారిశుద్ధ్య కార్మికుల ద్వారా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయం సిబ్బంది గ్రామ సచివాలయం ఉద్యోగులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజును పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అంకితభావంతో ప్రజాసేవ చేస్తూ, యువ

నాయకుడిగా జాతీయ రాజకీయాల్లో రామ్మోహన్ నాయుడు ప్రత్యేక ముద్ర వేయడం అభినందనీయమన్నారు. రామ్మోహన్ నాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరింత సేవ చేసేలా దైవకృప ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

కొత్తూరు: కేంద మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ

శ్రేణులు ఘనంగా నిర్వహిం చాయి. పొన్నూటూరు గ్రామంలో జేమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 279 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. గ్రామ సర్పంచ్ ఎద్దు చామంతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. యువత ప్రతినిధి ఎద్దు సంతోష్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. మండల కేంద్రం కొత్తూరులో టీడీపీ నాయుకులు రెండు వర్గాలు వేర్వేరుగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. టీడీపీ నేత వైస్ ఎంపీపీ లోతు గెద్ద తులసి వరప్రసాదరావు ఆధ్వర్యంలో, టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు ఆగత ముడి మాధవ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

మెలియాపుట్టి: నేటి యువత పదిమందికి ఆదర్శం కావాలని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ఆదర్శం చేసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ సాయి గణేష్ అన్నారు. శ్రీకాకుళం ఎంపీ కేంద్రమంత్రి పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు

జన్మదిన వేడుకలు పురస్కరించుకుని మెలియాపుట్టి మండలలో గల మర్రిపాడు సి గ్రామంలో సర్పంచ్ రవ్వల అనురాధ, గణపతి రావుల నేతృత్వంలో గురువారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సచివాలయ ప్రాంగణంలో ప్రభుత్వ భవనాలకు స్థలాన్ని ఇచ్చిన స్థలదాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవ్వల అనురాధ, గణపతిరావు, పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహన్రావు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు నంబాల వెంకటరావు, పాతపట్నం ఎంసి ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి బైరిసింగి దినకర్, జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, పూర్వపు ఏఎంసి ఉపాధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, బొచ్చు ప్రసాద్, పరమేశ్వర్ రెడ్డి, భాస్కర్‌రావు, శ్రీధర్, పైడ్రాజు, సయ్యద్ సిలార్, వెంకట్రావు, గిరిజన సంఘ నాయకురాలు బైరిసింగి ధరణి, నాయుడు పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పేట: కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అదేశనుసారం ఎల్.ఎన్.పేట మోదుగువలస జంక్షన్ నందు శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మామిడి అప్పారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంజీఆర్ హెల్త్‌కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీకాకుళం వారి సహకారంతో

ఎల్.ఎన్ పేట మండలం, కోవిలాం కోలని, మెయిన్ రోడ్ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరం పాతపట్నం శాసనసభ్యులు, ఎం.జీ.ఆర్ హెల్త్‌కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు, ప్రముఖ వైద్యులు మామిడి సాయి గణేష్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## మత్తు పదార్థాల నియంత్రణే కూటమి లక్ష్యం

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్రంలో మత్తు పధార్థాలను పూర్తి స్థాయిలో నియంత్రించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం మాదకద్రవ్యాలపై అభ్యుదయం సైకిల్ యాత్ర ద్వారా ప్రజలను, యువతను, విధ్యార్థులను కలుసుకుంటూ ఏర్పాటు చేసిన పోలీసు శాఖ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం మండలంలోని మడపాం టోల్‌ప్లాజా వద్ద కూటమి నాయకులతో ఎమ్మెల్యే, రమణమూర్తి, నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్, బగ్గు అర్చన వారికి స్వాగతం పలుకుతూ, కోమర్తి వరకూ సైకిల్

త్రొక్కుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో మత్తు పధార్థాల నివారణకు కూటమి ప్రభుత్వం ఈగల్ అనే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, గంజాయి నిర్మూ లనకు పటిష్టవంతమైన చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల పోలీస్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే మహిళలకు లబ్ది

విశాలాంధ్ర-కవిటి: కూటమి ప్రభుత్వంతోనే మహిళలకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు గురువారం కవిటిలోని చింతామణి భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద మహిళలకు 126 ఉజ్వల్ గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం నుంచి మహిళలకు పొగలేని పొయ్యిలను, గ్యాస్ పొయ్యిలు, సిలిండర్లను అందించడం జరిగిందని దీంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గ్యాస్ సిలండర్ కావాల్సిన ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకుంటే వారికి వెంటనే కనెక్షన్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధక్షులు పొందల కృష్ణారావు, ఏఎంసి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పీఏసీఎస్ అధ్యక్షులు యర్ర.బాసుదేవు ప్రధాన్, మాజీ జడ్పీటీసీ బెందాళం రమేష్, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, శ్రీనివాస్ రౌళో, బెందాళం తిరుమలకుమార్, భీమారావురౌళో, కే.లక్ష్మి, పూడి ప్రవీణ్, శ్రీ చింతామణి భారత్ గ్యాస్ ఏజెన్సీ డీలర్లు ప్రసాద్, వెంకటరావు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు ప్రతిష్టాత్మక అవార్డు

### శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

**విశాలాంధ్ర-రణస్థలం:** విశాలాంధ్ర బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎకనమిక్ టైమ్స్ ఎంపిక చేయడం రాష్ట్రానికి గర్వకారణమని శాసనసభ్యులు శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు తెలిపారు. అత్యంత ప్రముఖులు, నిపుణులతో కూడిన జ్యూరీ ఈ అవార్డుకు చంద్రబాబు నాయుడు ను ఎంపిక చేయడం ఆయన దూరదృష్టి, సంస్కరణాత్మక నాయకత్వానికి నిదర్శనమన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, పరిపాలనా సంస్కరణల దిశగా ఆయన చేపట్టిన చర్యలకు ఇది గొప్ప గుర్తింపు అని ఈ ప్రతిష్టాత్మక గౌరవం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణానికి మరింత వేగం ఇస్తుందని విశ్వసిస్తున్నానని ముఖ్యమంత్రి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## అమరవీరుల చరిత్రలను వెలుగులోకి తీసుకురావాలి

### పిడిఎం రాష్ట్ర బాధ్యులు వై వెంకటేశ్వర్లు

**విశాలాంధ్ర-పలాస:** స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన అనేకమంది వీరుల చరిత్రలను తెలుగులోకి తేవలసిన అవసరం ఉందని వారి స్ఫూర్తితో నిజమైన స్వాతంత్ర్యం సాధించుకోవాలని పిడిఎం రాష్ట్ర బాధ్యులు వై వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పలాస మండలం మాకన్నపల్లి గ్రామంలో పిడిఎఫ్ జిల్లా కార్యదర్శి సాలిన వీరస్వామి అధ్యక్షతన నిర్వహించిన భారత స్వతంత్ర పోరాటంలో అమరులైన విప్లవ వీరులు కామ్రేడ్ అష్ఫాఖులాఖాన్, రాంప్రసాద్ బిస్మిల్, రోషన్ సింగ్, రాజేంద్రనాథ్ లహరి లను స్మరించుకుంటూ దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం ( పిడియం) సంస్మరణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగావై. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో కామ్రేడ్స్ అశ్వఖుల్లాఖాన్, రాంప్రసాద్ బిస్మిన్, రాజేంద్రనాథ్ లహరి, రోషన్ సింగ్ లాంటి వేలాదిమందివీరులుబ్రిటిష్సామ్రాజ్యవాదాని కి వ్యతిరేకంగా ప్రాణ త్యాగాలు చేసిన ఫలితమే అధికార మార్పిడి అని అన్నారు. ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం కావాలని ఆనాటి దేశభక్తులు పోరాడి ప్రాణాలర్పించారని, వారు కోరుకున్న ఒక మనిషిని మరొక మనిషి దోచుకోవడానికి వీలులేని సమ సమాజం సాధించుకోవాలని ఆ అమరులను స్ఫూర్తి గా తీసుకుని, నేడు దేశంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు మద్దతుగా నిలబడి నిజమైన స్వాతంత్రం కోసం పోరాడటమే మనం వాళ్లకిచ్చే నిజమైన ఇవ్వాలని అన్నారు. పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిరి దానేష్ మాట్లాడుతూ అమరుల త్యాగాలను దేశ ప్రజల దృష్టి నుంచిమళ్లించిమేమేదేశభక్తులుగాచెప్పుకునేప్ర పయత్నంచేస్తున్నాఆర్ఎస్ఎస్నుఎదుర్కోవాల నిపిలుపునిచ్చారు,సిపిఐఎంఎల్న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వంకల మాధవరావు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల పైన కమ్యూనిస్టు భావజాలం పైన నేడు బిజెపి నాయకుల దాడులకు వ్యతిరేకంగా విశాల ఐక్య సంఘటన ఏర్పాటుకు ప్రయత్నం చేయాలని బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా. బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. అరసం నాయకులు చింతాడ కృష్ణారావు, డెమొక్రటిక్టీచర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు కోత ధర్మారావు, ప్రగత శీల కార్మిక సమైక్య జిల్లా బాధ్యులు మద్దిల ధర్మారావు, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రావు, రైతు సంఘం బాధ్యులు అజయ్, అమరుల బంధుమిత్రుల సంఘం జిల్లా బాధ్యులు కోదండరావ్, మధ్యల రామారావు లిబరేషన్, ప్రజా కళామండలి చిరంజీవి, కొమ్మెర వాసు కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్, ప్రజా కళాకారులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. పిడియం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు, కమిటీ సభ్యులు లక్ష్మను, దుర్యోధన, గంగయ్య బాలరాజు ఎర్రయ్య ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్:** కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు ఆరోగ్యం బాగుండాలని, మరెన్నో పదవులను అలంకరించాలని టీడీపీ 31 డివిజన్ ఇన్చార్జ్ ఏపి ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి డైరెక్టర్ విభూతి సూరిబాబు ఆకాంక్షించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు పుట్టిన రోజు సందర్భంగా కలెక్టరేట్ దరిలో గల పెద్దమ్మ తల్లిఆలయంలో రామ్మోహన్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి, స్థానిక ఎంపిగా శ్రీకాకుళం నియోజకవర్గ అభివృద్ధికోసం పనిచేస్తున్నాని, విమాన రంగం అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. సమర్ధతకు మారుపేరు కింజరాపు రామ్మోహన్నాయుడు అని, రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, సాహు, సతీష్, భాస్కరరావు, ఇందుమతి, రాంబాబు, జయరాం, శంకరరావు, సాయినగర్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**కవిటి:** కేంద్ర పౌరవిమానయాన శాఖా మాత్యులు కింజరాపు.రామ్మోహన్నాయుడు జన్మదిన వేడుకలను కవిటి బస్టాండ్,శ్రీ చింతామణి భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ ను ఏర్పాటు చేసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ చేతులమీదుగా కట్ చేయించారు. అనంతరం ఒకరికి ఒకరు శు భాకాంక్షలు తెలియ చేసుకున్నారు. అలాగే మండలంలోని బెజ్జిపుట్టుగ శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి ఆలయంలో టిడిపి మండల అధ్యక్షుడు,మాజీ జడ్పిటిసి సభ్యుడు పొందల కృష్ణారావు,కుమారి ఆధ్వర్యంలో రామ్మోహన్ నాయుడు జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సత్యం స్వామి,రాజు స్వామి,రాజేష్ స్వామిలచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నందిగాం:** స్థానిక తెదేపా కార్యాలయంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు పుట్టిన రోజు వేడుకలను తెదేపా శ్రేణులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పోలాకి చంద్రశేఖరరావు, అజయకుమార్, మళ్ల బాలకృష్ణ,, కొన్ని ప్రసాద్, మదన్ గౌడ్, కూర్మారావు తులుగు మహేష్, కొన్ని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**హిరమండలం:** గురువారం కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను కింజరాపు అభిమానులు టీడీపీ నాయకులు కార్యకర్తలు మండలంలో ఘనంగా నిర్వహించారు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముద్దుల కుమారుడు డా. మామిడి సాయి గణేష్ హిరమండలం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో కేక్ ను కట్చేసి టీడీపీ నాయకులు కు కార్యకర్తలకు పంపిణీ చేసారు. అనంతరం హిర మండలం లోని ప్రేమ సాయి వృద్ధా శ్రమ వాసులు కు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ప్రతినిధి టి తిరుపతిరావు మండల టీడీపీ అధ్యక్షులు దారపు ఢిల్లే శ్వరరావు జడ్పీటీసీ పి బుచ్చి బాబు, హిర మండలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా,, పోతు రాజు శ్రీధర్, టీడీపీ నాయకులు లాడే శ్రీకృష్ణ, ఎంపీటీసీ తట్ల శంకర్రావు, చందక నాగరాజు,వై తవిటయ్య, మాజీ సర్పంచ్ చెట్టు శ్రీనివాస్ సర్పంచ్ లు సుంకరి కోటేశ్వరరావు, ఎం రామారావు, ఎం ఘనపతి, వై ప్రసాద్ రావు మాజీ ఎంపీటీసీ టి మురలీధర్, చాపల రామారావు తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు దుప్పట్లు పంపిణీ

**కోటబొమ్మాళి:** కేంద్ర విమానా శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక ప్రకాష్ నగర్కాలనీకి చెందిన సీనియర్ నేతలు మద్ది కృష్ణారావు, భోగి అక్షయ రెడ్డి, మంగి రమణ, మెట్ట మోహన్రావు లు వారి ఆర్థిక సహాయంతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రమేష్ చేతుల మీదుగా 50 మంది పేదలకు దుప్పట్లు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్మోహన్ నాయుడు దేశానికే కాక మన నియోజకవర్గానికి కూడా ఎంతో సేవలు అందిస్తున్నారని ఆయన జన్మదినం పురస్కరించుకొని పేదలకు ఏదో ఒక కార్యక్రమం చేపట్టాలని ఉద్దేశంతో కార్యకర్తలంతా ఇటువంటి కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పిఎసిఎస్ డైరెక్టర్ సకల భక్తుల రామ్ కుమార్, టిడిపి మండల పట్టణ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వీరంతా దానికి కొత్తమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించి రామ్మోహన్ నాయుడు మరింత అభివృద్ధి పథంలో నడవాలని, ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.

**సంతబొమ్మాళి:** పౌర విమానాయన శాఖ మంత్రి ,శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు సంతబొమ్మాళి మండల కేంద్రములో తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి జీరు భీమరావు, రెడ్డి అప్పన్న ఆధ్వర్యంలో నాయకులు రాంమోహన్ నాయుడు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం పంచు కొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూదేశం గర్వించదగ్గ నేత మనకు పార్లమెంటు సభ్యులు గా ఉండటం గర్వకారణం అని కొనియాడారు. ఈకార్యక్రమం లో పిఎసిఎస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావు, తెలుగుదేశం యువ నాయకులు సుగ్గ శాంతిస్వరూప్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మార్జునరెడ్డి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ పుక్కళ్ల శ్రీనివాసరావు, ధూపాన రమణారెడ్డి, అప్పిని వెంకటేష్, ఏఎంసీ డైరెక్టర్ సూరాడ ధనరాజ్, మాజీ సర్పంచ్ మెండ అప్పారావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు కూచెట్టి భానుప్రకాష్, తెలుగుదేశం నాయకులు శవ్వాన ప్రసాదరావు ,తెలుగుయువత, తెలుగుమహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేశవరావు పేటలో మెగా వైద్య శిబిరం

**విశాలాంధ్ర-ఎచ్చెర్ల:** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 3వరోజు కేశవరావు పేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపులో సుమారు 120 మంది పాల్గొన్నారు. షుగర్, బీపీ తదితర వాటిపై గ్రామంలో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించారు.ఎచ్చెర్ల లో ప్రతి ఇంటికి వాలంటీర్ వెళ్లి ఎలాంటి సమస్యలు ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులకు సెల్ఫోన్ వలన జరిగే అనర్థాలు గురించి వివరించారు. ఎస్.ఎం.పురం గ్రామంలో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నం చేయాలని వాలంటీర్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బురిడి కంచరాం లో గ్రామాల్లో వేప చెట్టు కనిపించటం లేదని మొక్కలు నాటడం, అవశ్యం అనీ చెట్లు నరికివేత వలన భూతాపం పెరిగిపోతోందని భవిష్యత్తు తరాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. గ్రామంలోని స్థానిక కోనేరు దగ్గర ఆంజనేయ స్వామి వారి విగ్రహం ఆ చుట్టుపక్కల మరియు పాఠశాల విద్యార్థులతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ గారు, ఏవో డా. ముని రామకృష్ణ, డీన్ డా.శివరామకృష్ణ, ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావు, క్యాంపస్ 2 ఇన్చార్జి సాగర్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.వి.సింహాచలం,డా.బి.శ్రీధర్, శ్రీమతి వి.గాయత్రీ, శ్రీ.టి.అసిరినాయుడు, శ్రీమతి ఆర్.పద్మావతి మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందన

**విశాలాంధ్ర-కవిటి:** కవిటి మండలం పీకే పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్లో ప్రథమ స్థానం సాధించి శుక్రవారం జిల్లాలో జరగబోయే సైన్స్ ఫెయిర్కు ఎంపికైన సందర్భంగా విద్యార్థులు దినేష్, సురేష్, సైన్స్ ఉపాధ్యాయులైన కె. లింగ రాజు, ఎస్.మురళీధర్ పాఠశాల వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంఈఓ ధనుంజయ మజ్జి, ప్రధానోపాధ్యాయులు మురళీప్రకాష్, ఎస్ఎంసి చైర్మన్ డిల్లేష్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## గరిమెళ్ళ జయంతి, వర్ధంతులు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

### -గరిమెళ్ళ మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బాడాన

**విశాలాంధ్ర -పోలాకి:** ప్రముఖస్వాతంత్ర్య సమరయోధులు ప్రజాకవి స్వర్గీయ గరిమెళ్ళ సత్యనారాయణ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని గరిమెళ్ళ మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బాడాన రాజు కోరారు. గురువారం గరిమెళ్ళ సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన ప్రియాగ్రహారంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాడాన రాజు మాట్లాడుతూ జాతి మరిచిపోయిన జాతిరత్నం గరిమెళ్ళ సత్యనారాయణ అని, ఆయన రచనలు, జీవిత చరిత్ర,త్యాగం నేటి తరానికి తెలిసే విధంగా పాఠ్యాంశాలు గా చేర్చాలని కోరారు. గరిమెళ్ళ సత్యనారాయణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.జగదీశ్వర రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధన కోసం తన ధన, ప్రాణాలను త్యాగం చేసిన గరిమెళ్ళ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.ప్రభుత్వఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఆరవ తరగతి తెలుగు పాఠ్య పుస్తకంలో గరిమెళ్ళ రచించిన మాకొద్దీ తెల్ల దొరతనం గేయం పాఠ్యాంశంగా చేర్చడం గర్వకారణం అన్నారు. ప్రగతి సాహితీ సమాఖ్య అధ్యక్షులు ఐ.గణపతి రావు మాట్లాడుతూ గరిమెళ్ళ పేరిట గల జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం తో పాటు అందరం కృషి చేసిన నాడే ఆయనకు ఘన నివాళి కాగలదని అన్నారు. ఈ సందర్భంగా ఇలపండ గణపతి రావు పాడిన మాకొద్దీ తెల్ల దొరతనం అను గేయం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రగతి సాహితీ సమాఖ్య అధ్యక్షులు ఐ.గణపతి రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.జగదీశ్వర రావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.విశ్వేశ్వర రావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఎస్.ధనుంజయ రావు, దుర్గా రావు, అసిరి నాయుడు, గౌరీ శంకర్, శాంతి స్వరూప్, మల్లి బాబు, లక్ష్మి, రాజ మోహిని, తిరుపతి రావు, రామారావు, మోహన్ రావు, వెంకట రమణ, వెంకట రావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 20 రోజుల్లోనే పింఛను ప్రయోజనాలు

### -ప్రిన్సిపల్ అకౌంట్స్ జనరల్ శాంతి ప్రియ

**విశాలాంధ్ర-శ్రీకాకుళం:** పదవీ విరమణ చేసిన 20 రోజుల్లోనే పింఛను ప్రయోజనాలు అందించేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్. శాంతి ప్రియ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన 'పెన్షన్ అదాలత్'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ అదాలత్లు నిర్వహిస్తూ పింఛనుదారుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నది పదో కార్యక్రమమని ఆమె చెప్పారు. పెన్షన్ కేసులను క్షేత్రస్థాయిలోనే పరిశీలించి, ప్రతి కేసును వ్యక్తిగతంగా విచారించి అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వేగంగా ఇచ్చేందుకు 'ఆర్పీబీఎస్' అనే నూతన వ్యవస్థను తీసుకొచ్చామని, పింఛను ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా మార్చామని, పెన్షనర్లు తమ డాక్యుమెంటేషన్ను స్వయంగా ఆన్లైన్ చేసుకునే సౌకర్యం కల్పించామని శాంతి ప్రియ వివరించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్ మంజూరు పత్రాలను త్వరలోనే ఎలక్ట్రానిక్ పద్ధతిలో అందించనున్నట్లు తెలిపారు. చాలామంది పదవీ విరమణ తర్వాత ప్రతిపాదనలు పంపడం వల్ల ప్రయోజనాలు అందడంలో జాప్యం జరుగుతోంది. దీనిని నివారించేందుకు ఈ నెల నుంచే కొన్ని విభాగాల ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ పెన్షన్ చెల్లింపు ఆర్డర్ మంజూరు పత్రాలను ఆన్లైన్ ద్వారానే అందజేస్తామని ఆమె పేర్కొన్నారు. ఆన్లైన్ దరఖాస్తు విధానంపై ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక వీడియోను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు ఆమె వెల్లడించారు. ప్రభుత్వ వ్యయ నిర్వహణలో డ్రాయింగ్, డిస్బర్సింగ్ ఆఫీసర్లు (డీడీఓలు) మొదటి వరుస జవాబుదారీతనం కలిగి ఉంటారని శాంతి ప్రియ గుర్తుచేశారు. విలేకర్ల సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ ఎన్.మోహనరావు, డిప్యూటీ ఎకౌంట్ జనరల్ కుషాల్ కార్తీక్ కూడా ఉన్నారు.

## విద్యార్థులు పోటీతత్వంతో ముందుకు సాగాలి

### -మండల విద్యాశాఖధికారులు దేవేందరరావు, పద్మనాభం

**విశాలాంధ్ర -మెలియాపుట్టి:** విద్యార్థులు విద్యార్జన సమయంలో విద్యతోపాటు క్రీడలు ఇతర అంశాల్లో పోటీతత్వాన్ని పెంపొందించుకొని ముందుకు సాగి పది మందికి ఆదర్శంగా నిలవాలని మండల విద్యాశాఖధికారులు సవర దేవేంద్రరావు, మల్లారెడ్డి పద్మనాభంలు అన్నారు. మండలంలో గల చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఎంఈఓ లు దేవేందర్ రావు, పద్మనాభంలు ప్రారంభించిన ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో గ్రూపు, వ్యక్తిగత మరియు ఉపాధ్యాయ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. గ్రూపు విభాగంలో సస్టైనబుల్ అగ్రికల్చర్, వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ ఆల్టర్నేటివ్ ప్లాస్టిక్, సోలార్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీ డైనమిక్ మొబైల్ ఛార్జింగ్, రిక్రియేషనల్ మ్యాథమెటికల్ మోడలింగ్, హెల్త్ అండ్ హైజిన్, వాటర్ కన్జర్వేషన్ అండ్ మేనేజ్మెంట్ విభాగాల్లో నిర్వహించిన జడ్పీహెచ్ చాపర ఫార్మర్స్, సేఫ్టీ యాక్టింగ్, సోలార్ ఎనర్జీ, యాంగిల్ విత్ నేమ్స్, జడ్.పి.హెచ్ కోసమాల సోలార్ ఎనర్జీ, జడ్పీహెచ్ పి ఎల్ పురం డైనమో మొబైల్ ఛార్జింగ్, జడ్పీహెచ్ జాడుపల్లి టర్నింగ్ ట్రాష్ ఇన్ టూ ఎలక్ట్రిసిటీ అండ్ క్లీన్ ఎయిర్, నేల బొంతు ఆశ్రమం పాఠశాల స్ప్రింగ్ లింకర్ మెథడ్, వ్యక్తిగత విభాగాలలో బీ సర్ఫేస్ఫుల్ అగ్రికల్చర్ ట్రాన్స్పిటేషన్ - జి టి డబ్ల్యూ కేజీబీవీ మెలియాపుట్టి, గ్రీన్ ఎనర్జీ జడ్పిహెచ్ఎస్ పెద్ద పద్మాపురం, ఉపాధ్యాయుల ఇండివిజువల్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ మెలియాపుట్టి. సెలెక్ట్ అయ్యాయని తెలియజేస్తూనే, 19వ తేదీ శుక్రవారం నాడు జిల్లా స్థాయిలో గురజాడ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో పాల్గొంటాయన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు సుమారు 500 మంది వరకు పాల్గొనగా 45 మంది విద్యార్థులు 31 రకాల ప్రాజెక్టులు ప్రదర్శనకు నిలిచేయన్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వ్యాసగీత , ఎగ్జిబిషన్ ప్రాజెక్టు సెలక్షన్ కమిటీ జడ్జిలుగా పి.ఏ రామానందం, కెమిస్ట్రీ లెక్చరర్ జూనియర్ కళాశాల పెద్దమడి, వై.కృష్ణ కుమారి ఫిజికల్ సైన్స్ జూనియర్ కాలేజ్ మెలియాపుట్టి, బి. ప్రతాప్ కుమార్ బోటనీ లెక్చరర్ ఎస్ కే కే జూనియర్ కాలేజ్ చాపర, జడ్జిలుగా వ్యవహరించగా మెలియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు సంధానకర్తగా వ్యవహరించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుడే రారాజు

### వినియోగదారులసెక్రటరీ ఎ వి సురేష్

**విశాలాంధ్ర-హిరమండలం:** నకిలీ వస్తువులు నకిలీ ఔషధాలు, కల్తీ ఆహారపదార్థాలు. మోసపూరితతునికలు కొలతలు. మోసపూరిత ప్రకటనలు పై వినియోగదారులు అప్రమత్తం గా ఉండాలని వినియోగదారుడే రారాజు అని జిల్లా వినియోగదారుల ఆర్గనైజింగ్ సెక్రటరీ అందవరం వెంకటసురేష్ పిలుపు నిచ్చారు. గురువారం హిరమండలం ఏటీ రహదారి పై వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా హిరమండలం ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రజా ప్రతినిధులు తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులు మోసపోకుండా ఉండాలని మోసపోతే వినియోగదారులఫోరంకు ఫిర్యాదు చేయాలని ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతి రావు మాస్టర్ మండలటీడీపీ అధ్యక్షులు దారపు ఢిల్లే శ్వరరావు, జడ్పీటీసీ పీ బుచ్చి బాబు, ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్ రావు, తహసీల్దార్ ఎన్ని జోగారావు, ఎం ఈ ఓ కిలారి రాంబాబు, హిర మండలం ఉన్నత పాఠశాల హెచ్ ఎం టీ కేశవ రావు. డిప్యూటీ ఎంపీడీఓ డి గోవిందా రావు ఎంపీటీసీ తట్ల శంకర్ రావు, వై తవిటయ్య, లాడే శ్రీకృష్ణ, టి మురళి దర్, చెట్టు శ్రీనివాస్ రావు, హిర మండలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా.. పోతురాజు శ్రీధర్, చందకనాగరాజు, యు రాజు, ఎస్ గోవిందరావు, జి సింహచలం వి అప్పలరెడ్డి, సర్పంచ్ సుంకరి కోటేశ్వరరావు బొత్స శ్రీను విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి వినియోగదారుడే

### - ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడు

**విశాలాంధ్ర-కవిటి:** ప్రతి విద్యార్థి వినియోగదారుల హక్కులు తెలుసుకోవాలని ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడు అన్నారు. ఈ మేరకు గురువారం కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోజాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా ప్రతిజ్ఞ, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులూ వినియోగదారులే కాబట్టి వినియోగదారుల హక్కులను తెలుసుకొని ఉండాలని, తల్లిదండ్రులకు,ప్రజలకు తెలియ పరిచి,వారిని అప్రమత్తత చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. 1986లో చేసిన వినియోగదారుల రక్షణ చట్టాన్ని 2019లో సవరించి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆన్లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టులు మొదలగు వాటి నుండి రక్షణ పొందేందుకు చట్టం వినియోగదారులకు రక్షణ కల్పిస్తుందని తెలిపారు. సమాజంలో అనేక రకాలుగా మోసాలు జరుగుతున్నాయని, వాటి నుంచి రక్షణ కల్పించడానికి ప్రభుత్వాలు వినియోగదారుల రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేస్తున్నాయని,వాటి పట్లవినియోగదారులుఅవగాహనకలిగిఉంటేనేవాటివినియో గంజరుగుతుందనిఅన్నారు. ఈసందర్భంగావినియోగదారు ల క్లబ్ కన్వీనర్ జే పాపారావు,కో-కన్వీనర్ జీ.విష్ణుమూర్తి వినియోగదారుల హక్కుల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.హరి, కే.ఉగాది నాయుడు, బి.శ్రీనుబాబు, డి.అనసూయ, డి.రమేష్,ఎల్.ఆనంద్,బి.అంజన,విద్యార్థులు పాల్గొన్నారు.

## కుమార్ కళాశాలలో గణిత దశావధానం

**విశాలాంధ్ర-సోంపేట:** పట్టణంలోని శ్రీ కుమార్జూనియర్కళాశాలలో గణిత అవధాని మద్దు తిరుపతిరావు ఆధ్వర్యంలో 275వ గణిత దశావతానం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులను అధ్యాపకులను ఎంతగానో ఆకట్టుకుంది. గణితంలో గల చిక్కుముడులను సులభమైన రీతిలో చటక్కున పరిష్కరించే అవధానం అందర్నీ అబ్బురపరిచింది. ముందుగా ప్రారంభించిన ధారణ కార్యక్రమంలో అడిగిన ప్రశ్నలకు ఒకేసారి సమాధానాలు చెబుతూ అవధాని తిరుపతిరావు తన ఘనతను చాటుకున్నారు. నా డైరెక్టర్ రవికుమార్ అధ్యాపకులు మాట్లాడుతూ అవధాని తిరుపతిరావు అసాధారణ ఘనతను కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో గణితం పై ఉండే భయం ఏమాత్రం లేకుండా పోతుందని అందరూ ధైర్యంగా గణిత సమస్యల పరిష్కారానికి ముందుకు వస్తారని అన్నారు. ఈ సందర్భంగా తిరుపతిరావును ఘనంగా సత్కరించారు.

## ఘనంగా కేంద్రమంత్రి పుట్టినరోజు వేడుక

**విశాలాంధ్ర- సోంపేట:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను సోంపేట పట్టణంలో టిడిపి కార్యాలయం వద్ద గురువారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణం నుంచి మండలం నుంచి కార్యకర్తలు నేతలు హాజరుకాగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షురాలు శ్రీ పురుషోత్తం శ్యామల చేతుల మీదుగా కేక్ కటింగ్ చేపట్టారు. యుక్త వయసులో కేంద్ర మంత్రిగా క్రియాశీలకమైన పాత్ర పోషిస్తున్న రామ్మోహన్ నాయుడు భవిష్యత్తులో మరింతగా ఎదగాలని మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మద్దు కుమారు, ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి మద్దిల నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి సూరాడ చంద్రమోహన్, టిడిపి నేతలు బీన ఆనంద్,ఒకటి రెండు నిట్ట గోపాలు, చిత్రాడ శేఖర్, చిత్రాడ శ్రీనివాస్, రెళ్ల నారాయణ, మద్దు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత సుశీలమ్మ తల్లి జ్ఞాపకార్థం మేఘా క్రికెట్ టోర్నమెంట్

**విశాలాంధ్ర -కొత్తూరు:** తన మాతృమూర్తి దివంగత భామిడి సుశీల జ్ఞాపకార్థం ఈ నెల 22తేదీ నుండి ఓంద్రు జోలగ్రామం లో మేఘా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తూ న్నట్లు సామజిక వేత్త బిల్డర్ భామిడి రాజు ఓక ప్రకటన లో తెలిపారుఆసక్తి గల టీమ్లు తమ ను సంప్రదించాలని అప్రకటన లో తెలిపారు మొదటి విజేత టీమ్ కు,30, 000.రూపాయలు రెండో విజేత టీమ్ కు 20 వేల రూపాయలు, తృతీయ టీమ్ కు, 10 వేల రూపాయలు నగదు గా బాహు మతులను అందివ్వడం జరుగుతుంది అని అన్నారు

## కొనసాగుతున్న ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు

**విశాలాంధ్ర-పలాస:** విద్యాశాఖ ఆధ్వర్యంలో పలాస రైల్వే క్రీడా మైదానంలో డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. గురువారం సీఐ రామకృష్ణ మైదానంలో ఉపాధ్యాయులతో పరిచయం చేసుకున్నారు. వివిధ మండలాల ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. న్యాయ నిర్ణేతలుగా పి.తవిటయ్య,తోటారావు, సిహెచ్.పద్మలోచనం, ఎస్.రామారావు, ఎస్.చంద్రశేఖర్, పి.గజేంద్ర, రవికాంత్, గణేష్, ప్రకాశ్ తదితరులు వ్యవహరించారు. శుక్రవారం పోటీలు ముగియనున్నాయి.

## స్మారక టెన్నికాయిట్ పోటీలు



**విశాలాంధ్ర -వలాన:** పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం దివంగత సురేష్ రెడ్డి స్మారక టెన్నికాయిట్ ఓపెన్ పోటీలు జరిగాయి. విజేతలు వీరే...బాలుర విన్నర్స్ సిహెచ్. తారకేశ్వరరావు, కె. ప్రవీణ్ కుమార్రన్నర్స్ ఎల్. దిలీప్, బి. సిద్ధార్థ థర్డ్ ప్లేస్ ఎం. దామోదరం, ఎం. మణికంఠ .బాలికల విన్నర్స్ కె.ఇందు, టీ లావణ్య రన్నర్స్ ఎం. ప్రియదర్శిని, కె. కావ్య థర్డ్ ప్లేస్ కె. జ్యోతిక.వై. మాధవి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రవికుమార్, వ్యాపారవేత్త మల్లా భద్రయ్య, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పి.తవిటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న టాలెంట్ టెస్టు

**విశాలాంధ్ర-నందిగాం:** స్థానిక నెప్ట్యూన్ డిస్కవరి స్కూల్లో ఈ నెల 20న ఉదయం 9.30 గంటలకు మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించనున్నట్టు కరెస్పాండెంట్ నాను రాజ్కుమార్ తెలిపారు. ఈ పరీక్షలో 4 నుంచి 10వ తరగతి విద్యార్థులు పాల్గొవాలని ఆయన తెలిపారు. ఈ నెల 19 సాయంత్రం 5 గంటల లోపల పాల్గొన్న విద్యార్థుల పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే

విశాలాంధ్ర-కవిటి: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని ఎంఈవో-2 సనపల.రామకృష్ణ అన్నారు. ఈ మేరకు గురువారం బొరివంక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 20 పాఠశాలలకు మంజూరైన క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలపై ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ బి. తులసీదాస్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు 38వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఓ వైపు పార్లమెంట్ జరుగుతున్న నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు.. ఆ సమావేశాలో పాల్గొంటూ హస్తినలో ఉండగా.. అయన అభిమానులు మాత్రం దేశ వ్యాప్తంగా తమ అభిమాన నేతపై ఆప్యాయతను చాటుకున్నారు. ప్రధాని మోదీ తో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, కీలక నేతలు వివిధ

సామజిక మాధ్యమాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రామ్మోహన్ నాయుడు లీడర్షిప్ లో పౌర విమానయాన శాఖ విప్లవాత్మక అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని.. ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అయన పార్లమెంట్ నియోజకవర్గం శ్రీకాకుళంలో.. జిల్లా వ్యాప్తంగా కూటమి శ్రేణులు, అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఆలయాలు, మసీదులు, ధర్గాలలో ప్రత్యేక పూజలు చేశారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీకాకుళం ఎనబై అడుగుల రహదారిలోని కేంద్ర మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద అయన జన్మదిన వేడుకలను శ్రేణులు ఘనంగా జరిపారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తో పాటు, జిల్లా నలుమూలల నుండి హాజరైన శ్రేణుల మధ్య కేక్ కటింగ్ చేసి.. అభిమాన నేతలు ఆత్మీయ శుభాకాంక్షలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పనితీరును ప్రశంసిస్తూ పలువురు నేతలు మాట్లాడారు. శ్రీకాకుళం కీర్తిని రామ్మోహన్ నాడు విశ్వ వ్యాప్తం చేశారని.. యువకుడు అయినప్పటికీ.. పనితీరులో ఎంతో పరిణితి చూపిస్తున్నారని కితాబిచ్చారు.

**- ప్రత్యేక ఆకర్షణగా 38 కిలోల భారీ కేక్...**

శ్రీకాకుళం నగరంలోని ఎనబై అడుగుల రహదారిలో జరిగిన జన్మదిన వేడుకల్లో 38 కిలోల భారీ కేకు ప్రత్యేక ఆకర్షణగా నిలచింది. రామ్మోహన్ నాయుడు 38వ జన్మదినోత్సవానికి గుర్తుగా అన్ని కిలోల భారీ కేకును ఏర్పాటు చెయ్యడంతో పాటు.. అయన ప్రాతినిధ్యం వహిస్తున్న పౌర విమానయాన శాఖకు గుర్తుగా.. విమానాశ్రయ ఆకృతిలో కేకును రూపొందించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కేకులో విమానాలతో పాటు, టెర్మినల్ బిల్డింగ్ ఆకృతి, విమానాశ్రయంలోని వివిధ భవనాలకు సూచనగా పలు ఆకృతులు, చెట్లు.. హైలెట్ గా నిలచాయి. అక్కడివారి దృష్టిని ఆకర్షించాయి.

**క్యాపబిలిటి ఉన్న కేంద్ర మంత్రి.. రామ్మోహన్ నాయుడు.. :ఎమ్మెల్యే గొండు శంకర్**

క్యాంప్ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిదిగా పాల్గొన్న గొండు శంకర్ అభిమానుల కేరింతల మధ్య కేకును కట్ చేసి శ్రేణులకు అందించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే ఉన్నత శిఖరాలు అందిరోహించిన రామ్మోహన్ నాయుడు.. కేంద్ర మంత్రిగా తన సామర్థ్యాన్ని సమర్థవంతంగా ప్రదర్శిస్తున్నారని కితాబిచ్చారు. కేంద్ర మంత్రిగా పూర్తి పరిణితి చూపిస్తున్నారని అన్నారు. సాధారణంగా కేంద్ర మంత్రులు అంటే.. తమ సమీక్షా సమావేశాలను తమ కార్యాలయాలలో నిర్వహిస్తూ ఉంటారని.. కాని రామ్మోహన్ నాయుడు అందుకు భిన్నంగా క్షేత్ర స్థాయిలో రాష్ట్రాలకు చేరుకొని.. పూర్తిగా అక్కడి పరిస్థితులను ఆకలింపు చేసుకుని.. స్పష్టమైన ఫలితాల సాధన దిశగా తన శాఖను నడిపిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మన దేశ పౌర విమానయాన వ్యవస్థ.. ప్రపంచంలోనే మూడవ అత్యుత్తమ దేశీయ విమానయాన వ్యవస్థగా గుర్తింపు సాధించిందని అన్నారు. ఇవి ప్రామాణికంగా తీసుకునే.. 40 దేశాలు ఉండే ప్రతిష్టాత్మక ఏసియా ఫసిఫిక్ ఏవియేషన్ కాన్ఫరెన్స్ కు చైర్మన్ గా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. విమానం.. ప్రతీ ఒక్కరికి చేరువ కావాలనే ఉద్దేశంతో.. అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఉడాన్ యాత్ర ద్వారా పది రూపాయలకే ఆహరం ఇప్పుడు విమానాశ్రయాలలో అందుబాటులో ఉంటోందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రను ఉత్తమాంధ్రగా మార్చే భోగాపురం విమానాశ్రయం జూన్ కన్నా ముందే ప్రారంభం కాబోతు ఉండటం.. రామ్మోహన్ నాయుడు పనితీరుకు, తన ప్రాంతంపై ఉన్న అమితమైన ప్రేమకు నిదర్శనం అని స్పష్టం చేశారు. అనేక వ్యతరేక వర్గాలు అదేపనిగా అనవసర విమర్శలు చేసినా.. ఇబ్బందులు అన్ని సరి చేస్తూ.. సమర్థవంతంగా ఇండిగో సమస్యను పరిష్కరించారని అన్నారు. నెలకు ఒక విమానాశ్రయం చొప్పున ప్రారంభోత్సవాలు చేస్తూ.. దేశ విమానయాన వ్యవస్థపై తన మార్క్ చూపించారని అన్నారు. 40 కోట్ల విమాన ప్రయాణీకుల లక్ష్యాన్ని చేరుకోవాలనే సంకల్పంతో రామ్మోహన్ నాయుడు నాయకత్వంలో దేశ విమానయాన రంగం బలమైన అడుగులు వేస్తోందని గుర్తు చేశారు. అలాంటి అభిమాన నేత జన్మదిన వేడుకల్లో తాను భాగస్వామ్యమవ్వడం ఆనందంగా ఉందని.. విశేష ప్రజభిమాన్ని చూరగొన్న రామ్మోహన్ నాయుడు.. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో.. ప్రజారంజక పాలన అందించాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని అన్నా క్యాంటిన్ లో గొండు శంకర్.. ఒకరోజు భోజన ఖర్చులు భరిస్తూ.. అక్కడి వారందరికీ ఉచితంగా భోజనాలను అందించారు. ఈ సందర్భంగా అక్కడివారందరూ రామ్మోహన్ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకల్లో శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఊరు వాడ ఎకమైంది. కూటమి శ్రేణులంతా పాల్గొని ఘనంగా వేడుకలు నిర్వహించారు.

నరసన్నపేట: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు, కింజరాపు రామ్మోహన్నాయుడు కీర్తి విశ్వవ్యాప్తమైందని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం కేంద్ర మంత్రి, రామ్మోహన్నాయుడు జన్మదిన వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే, రమణమూర్తి ముందుగా శ్రీకాకుళం మాజీ ఎం.పి, మాజీ కేంద్ర మంత్రి, కింజరాపు ఎర్రంనాయుడు చిత్రపటానికి, దివంగత ముఖ్యమంత్రి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. అనంతరం ఆయన కేక్ను

కట్ చేసి, కార్యకర్తలకు, నాయకులకు తినిపించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ సిక్కోలు బిడ్డగా రామ్మోహన్నాయుడు సాధిస్తున్న విజయాలు జిల్లా ఖ్యాతిని ప్రపంచ నలుమూలు చాటుతున్నాయని తెలిపారు. ఇండిగో సంక్షోభ సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి, దేశ ప్రధాని, నరేంద్ర మోడీ ప్రశంసలు పొంది, శ్రీకాకుళం ప్రజలకు గర్వకారణమన్నారు. రామ్మోహన్నాయుడు సాధించిన అవార్డులు ఆయన గొప్పతనాన్ని మరింతగా చాటుతున్నాయని, రాజకీయ రంగంలో తనదైన శైలిలో ముద్ర వేసుకొని, జిల్లా అభివృద్ధికి అనేక ప్రణాళికలు రచిస్తున్న రామ్మోహన్నాయుడు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్, బగ్గు అర్చన, నాలుగు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు,సర్పంచ్లు, ఎంపిటీసిలు, అభిమానులు పాల్గొన్నారు.

హిరమండలం: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు జన్మదిన సందర్భంగా గురువారం ఢిల్లీలో అధికారిక నివాసం అక్బర్ 22 రోడ్లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో

పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కేంద్రపౌర విమాన యానశాఖ మంత్రి నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్సించారు.

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం భావనపాడులో శ్రీ స్వామి వివేకానంద పార్కు వద్ద తెలుగుదేశం పార్టీశ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు, మిఠాయిలు జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు చీకటి శ్రీరామ్ చేతులు మీదగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిక్కోలు నుదుట సూర్యుడిలా వెలుగొందుతున్న రామ్మోహనుడు గత పన్నెండు ఏళ్ళ లో ప్రతిగ్రామానికి చేరువైన యువనేత ప్రతి ఇంటిమనిషిగా సొంతమైన ఎర్రన్న వారసుడు రామ్మోహన్ నాయుడు కీర్తి తండ్రికి తగ్గ తనయుడుగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారన్నారు. భవిష్యత్ నాయకుడు తెలుగుదేశం పార్టీ ఆశాజ్యోతి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినోత్సవము నౌపడ టిడిపి కార్యాలయంలో సీనియర్ టీడీపీ నాయుకులు సుగ్గు శాంతి స్వరూప్పే రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, పేసేంట్లకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఆదినారాయణ, భావనపాడు టిడిపి అధ్యక్షులు బై. తులసీదాసు, మాజీ సర్పంచ్ అల్లుపల్లి పోతయ్య, మరువాడ సర్పంచ్ సూరాడ దాసురాజు, ఏ ఎం సీ డైరెక్టర్ సూరాడ ధనరాజు, మాజీ ఆప్ కాప్ డైరెక్టర్ మైలపల్లి త్రినాధరావు, జిల్లా మత్స్యకారుల సంఘ నాయకులు అఢ్ల దానేసు, వంక యర్రయ్య, అఢ్ల ఎర్రయ్య, వంక కొర్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మెలియాపుట్టి: శ్రీకాకుళం ఎంపీ కేంద్రమంత్రి పౌర విమానయాన శాఖ మాత్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెలియాపుట్టి మండల కేంద్రంలో గురువారం రాధా గోవిందస్వామి ఆలయంలో మొదటిగా పూజా కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వర్గీయ కింజరపు ఎర్రం నాయుడు మొదలుకొని రామ్మోహన్ నాయుడు వరకు ఆ కుటుంబం ప్రజలకు చేస్తున్న సేవలను, అభివృద్ధిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహన్రావు, మండల దేశం పార్టీ అధ్యక్షులు నంబర్ల వెంకటరావు, పాతపట్నం ఎంసి ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి బైరిసింగి దినకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, శ్రీధర్, కృష్ణారావు, పైడిరాజు, భాస్కర్ రావు, బొచ్చు ప్రసాద్, పరమేశ్వర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, దేశం పార్టీ అభిమానులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టిన రోజు వేడుకను స్థానిక తెలుగుదేశం పార్టీ కేడర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణ మండల తెలుగుదేశం పార్టీ కేడర్ ఇచ్ఛాపురం ఇలవేల్పు శ్రీ స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలను ఎం.పి పేరు మీద జరిపించారు. అనంతరం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పత్రి తవిటయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోపింటి పద్మనాభం తదితరలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి తోటి వారితో సంతోషాన్ని పంచుకున్నారు.

కార్యక్రమంలో రెడ్డిక సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ కొండా శంకర్, కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పూనా సంతోష్, కౌన్సిలర్లు గేదెల శేఖర్, నారాయణ బెహరా, ఆశి లీలారాణి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడ కాళ్ళ జయదేవ్, మాజీ ఎమ్పీపి దక్కత డిల్లీరావు, నందిక జానకిరావు, జె. సంతోష్, రాహుల్, దక్కత కామేష్, రామారావు, దున్న కూర్మారావు, డిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి పరామర పరామర్శ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి.ఇటీవల చేపల వేట ప్రమాదవశాత్తు భావనపాడు గ్రామానికి చెందిన కొమర రాజయ్య మృతి చెందిన విషయము తెలిసిందే. గురువారం జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు చీకటి శ్రీరామ్ ఆ కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఓదార్చారు. మృతుడు భార్య లక్ష్మమ్మ కు మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుడు కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. పరామర్శించిన వారిలో మరువాడ సర్పంచ్ సూరాడ దాసురాజు,ఏ ఎం సీ డైరెక్టర్ సూరాడ ధనరాజు, మాజీ ఆప్ కాప్ డైరెక్టర్ మైలపల్లి త్రినాధరావు, మాజీ సర్పంచ్ అల్లుపల్లి పోతయ్య, భావనపాడు సొసైటీ అధ్యక్షులు ఆదినారాయణ, భావనపాడు టిడిపి అధ్యక్షులు బై. తులసీదాసు, జిల్లా మత్స్య సంఘ నాయకులు అఢ్ల దానేసు, వంక యర్రయ్య, అఢ్ల ఎర్రయ్య వంక కొర్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్స్‌కు 5జి ఫోన్‌లు పంపిణీ

విశాలాంధ్ర-పలాస: ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీని జోడించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు పిల్లల భవిష్యత్తును, పిల్లల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు అన్ని విభాగాలను కంప్యూటర్ కు అనుసంధానం చేయడం జరిగిందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.గురువారం పలాస క్యాంప్ కార్యాలయంలో నియోజవర్గం వ్యాప్తంగా ఉన్న 382 మంది అంగన్వాడి కార్యకర్తలకు ప్రభుత్వం మంజూరు చేసిన 5జీ మొబైల్ ఫోన్లు ను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు జరుగుతున్నాయన్నారు. పిల్లల భవిష్యత్తు మొదలయ్యేది అంగన్వాడి కేంద్రాల నుండేనన్నారు. పిల్లలకు, తల్లులకు, గర్భవతులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమన్నారు. అంగన్వాడీ కేంద్రాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు. ఇప్పుడు ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కి అనుసంధానంగా ఈ 5జి మొబైల్స్ ఎంతో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పలాస మందస సిడిపిఓ మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పి రామ్ వంజి సుతార్ మృతి శిల్పకళా రంగానికి తీరని లోటు

### - శిల్పి కళారత్న దివిలి అప్పారావు సంతాపం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: భారతీయ శిల్పకళా రంగానికి విశేషమైన సేవలు అందించిన ప్రఖ్యాత శిల్పి పద్మభూషణ్ రామ్ వంజి సుతార్ మరణం శిల్పకళా రంగానికి తీరని లోటు అని జిల్లాకు చెందిన ప్రముఖ శిల్పి కళారత్న దివిలి అప్పారావు పేర్కొన్నారు. వంద సంవత్సరాల వయస్సులో అనారోగ్యంతో గురువారం వేకువజామున ఢిల్లీలో మృతి చెందిన సుతార్ మరణం పట్ల అప్పారావు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సుతార్ తో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఢిల్లీలో ఉన్న రామ్ సుతార్ ఆర్ట్ స్టుడియోలో సుతార్ ని పలుమార్లు గౌరవపూర్యకంగా కలిసినప్పుడు శిల్పకళ విశేషాల్ని వివరిస్తూ, తన శిల్పకళా నైపుణ్యాన్ని సుతార్ ప్రశంసించారని తెలిపారు. శిల్పకళలో సుతార్ శైలి, వారి ప్రతిభ అనన్య సామాన్యమైనదని భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వారి కళాఖండాలు ఎందరికో స్ఫూర్తిని ఇస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే ఎత్తయిన స్టాట్యూ ఆఫ్ యూనిటీ విగ్రహం సుతార్ అసమాన్యమైన ప్రతిభకు నిదర్శనమని శిల్పి దివిలి పేర్కొన్నారు. శిల్పకళా రంగానికి సుతార్ అందించిన విశేషమైన సేవలకు గాను వారికి భారతరత్న పురస్కారం కేంద్రం ప్రకటించాలని కోరారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు గురువారం ప్రముఖ వ్యాపారవేత్త, కె.వి.జి.గుప్తా బట్టలు పంపిణీ చేశారు. కేంద్ర వియానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు, కింజరాపు రామ్మోహన్నాయుడు జన్మదినం సంధర్భంగా, అలాగే గుప్తా పుట్టినరోజు సంధర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు అందచేశారు. ఈ సంధర్భంగా కళింగ వైశ్య సంఘం రాష్ట్ర డైరక్టర్, జామి వెంకటరావు మాట్లాడుతూ రాజకీయ రంగంలో తన శైలిని ప్రపంచానికి చాటిచెప్పి, భవిష్యత్తులో మరిన్ని పదవుల్లో రామ్మోహన్నాయుడు రాణించి, శ్రీకాకుళం జిల్లా కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి, పీస కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొరివంక సబ్టేషన్ పరిధిలో 11 కేవీ,ఆర్డీఎస్ఎస్ పనులు నిమిత్తం సబ్ స్టేషన్ పరిధిలోని బెజ్జిపుట్టుగ, బార్లవీది,పిరియావీధి, బొరివంక గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస విద్యుత్తు శాఖ ఈఈ జి. యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండలం తొగరాం సబ్ స్టేషన్ లో ఆర్డిఎస్ఎస్ పనుల్లో భాగంగా నూ తన ఫీడర్లు అను సంధానం ఏర్పాటు వలన శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు గురు వారం తెలిపారు. ఈ పనుల్లో భాగంగా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తొగరాం, దూసి పేట, కొర్లకోట, జీకే వలస, నిమ్మతొర్లాడ, పాతూరు, కొరపం, హను మంతుపురం, చీమలవలస, పీర్ సాహెబ్ పేట, కలి వరం, తమ్మయ్యపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని చెప్పారు. ఈ అంత రాయానికి విద్యుత్ వినియోగదారులు సహక రించాలని సూచించారు.

## గ్రిగ్స్ పోటీల్లో పిఎంశ్రీ జిహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక పి.ఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నియోజకవర్గ గ్రిగ్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. బుధవారం సీనియర్ బాలికల విభాగంలో వాలీబాల్ విన్నర్స్, బ్యాడ్మింటెన్ విన్నర్స్, జావలిన్‌లో ద్వితీయ స్థానం, ట్రిపుల్ జంప్‌లో ద్వితీయ స్థానం, ట్రిపుల్ జంప్‌లో తృతీయ స్థానం, హై జంప్‌లో తృతీయ స్థానం కైవసం చేసుకున్నారన్నారు. అలాగే జూనియర్ గర్ల్స్ విభాగంలో టెన్నికాయిట్‌లో రన్నర్స్‌గా, ట్రిపుల్ జంప్‌లో ప్రథమ స్థానం, ట్రిపుల్ జంప్‌లో తృతీయ స్థానం, హై జంప్‌లో ప్రథమ స్థానం, హైజంప్‌లో ప్రథమ స్థానం, హైజంప్‌లో ద్వితీయ స్థానం, జావలిన్‌లో ద్వితీయ స్థానం, ద్వితీయ స్థానం, లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించారు. ఇక బాలుర విభాగానికి వస్తే, లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం, ట్రిపుల్ జంప్‌లో తృతీయ స్థానం సాధించారు. విజేతలైన విధ్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పైడి వెంకటరావు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్.సాయిశ్రీనివాస్‌శర్మ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## జాడుపూడిలో గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం జాడుపూడి ఆర్.ఎస్ లో గ్రామీణ బ్యాంక్శాఖను ఏర్పాటు చేయాలని ఏఎంసీ చైర్మన్ మణి చంద్రపకాష్ జెడ్ఆర్యుసిసి మెంబరు శ్రీనివాస్ రౌలో, ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ కుమార్ పట్నాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం వారు శ్రీకాకుళంలోని ఏపీ గ్రామీణ రీజనల్ బ్యాంక్ మేనేజర్ కార్యాయలంలో మేనేజర్ వారికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కడ బ్యాంకు సేవలు ఏర్పాటు చేయడం వలన చుట్టు ప్రక్కల 50 గ్రామాలకు చెందిన ప్రజలకు, స్వయంశక్తి సంఘాలకు ప్రయోజనం చేకూరుతుందని, అంతే కాకుండా రైల్వేస్టేషన్, జాతీయ రహదారి పక్కన ఉండే పెట్రోలు బంకులు, దాబా హెూటల్స్, విద్యాసంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడ్డ వాసుదేవు, చిన్నారావు, ఆర్.శ్రీనివాసరావు, టి. రాఘవులు, బి. రాముడు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన మండల అధ్యక్షునిగా గంగిట్ల లక్ష్మణరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కోటబొమ్మాళి రాజకీయ వేదికపై బీజేపీ జెండా మరింత ఎత్తుగా ఎగిరేలా కీలక పరిణామం చోటుచేసుకుంది. మండలం లఖందిడ్డి గ్రామానికి చెందిన గంగిట్ల లక్ష్మణరావు (బాల)ను కోటబొమ్మాళి బీ.జే.పీ మండల పార్టీ అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని జిల్లా బీ.జే.పీ అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు గురువారం అధికారికంగా ప్రకటించారు. కార్యకర్తలతో

కలిసి అడుగడు గున పార్టీ కోసం పనిచేసిన లక్ష్మణరావుకు ఈ బాధ్యతలు అప్పగించడం బీ.జే.పీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఆయన నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని నాయకులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ స్థానానికి అధ్యక్షత వహించిన మెట్ట తిరుమలరావు మండలంలో పార్టీ ఉనికిని ఎంతగానో చాటిచెప్పారు. ఆయన బి.జె.పికి కొత్త వరవడిని సృష్టించారు. అయితే ఇప్పుడు తాజాగా అధ్యక్ష పదవిని చేపట్టిన లక్ష్మణరావు పార్టీని మరింత ఉత్సాహంగా ఉత్తేజపరుస్తూ ముందుకు సాగించాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా బీ.జే.పీ నాయకులు పూడి తిరుపతిరావు, అట్టాడ బాబ్జి, మెట్ట తిరుమలరావు, లక్ష్మణరావును ఘనంగా అభినందించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, క్షేత్రస్థాయిలో బీ.జే.పీ.ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా మరింత కృషి చేయాలని నేతలు ఆకాంక్షించారు.

## పిల్లలు నడవడికపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-లావేరు: పాఠశాలకు వెళ్తున్న తమ పిల్లలు నడవడిక విద్యపట్ల ఉపాధ్యాయులు పైనే పెట్టకుండా తల్లిదండ్రులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ఎచ్చెర్ల ఏఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర అన్నారు. లావేరు జడ్పీ పాఠశాలలో గురువారం పదితరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలసి ఎస్ఎంసి చైర్మన్ లంకలపల్లి రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హారయ్యరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తు జీవితంలో ప్రయోజుగులు అయ్యిందుకు మొట్టమొదటి మెట్టు పది వతరగతేనని ఇక్కడ ఉపాధ్యాయులు చెప్పినట్టుగా విని భవిష్యత్తుకు ప్రాణలిక మెట్టు అని అన్నారు. తల్లిదండ్రులు కూడా బాధ్యత ఉపాధ్యాయులుకె కాకుండా ఎప్పటికప్పుడు తమ పిల్లలు ప్రవర్తన రోజు పాఠశాలకు టైమ్ కు వెళుతున్నార వస్తున్నారా చదువుతున్నారు. లేదా అనే బాధ్యత తల్లిదండ్రులు గా చూడాలని అన్నారు. పాఠశాల హెచ్ ఎం వి జగన్నాధరావు మాట్లాడుతూ పదితరగతి చదువుతున్న విద్యార్థులకు100 రోజులు

ఎడ్యుకేసన్ ప్రణలికలో భాగంగా మార్చి 15 నుంచి పబ్లిక్ పరీక్షలు అని రోజు పాఠశాల క్లాసులు వుంటాయని ఆదివారం కూడా పనిదినలేనని చెప్పారు రోజు వారికి పరీక్షలు పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పది విద్యార్థులుకు సెలవులు అనేవి లేవు అని చెప్పారు రోజు పరీక్షలు నిర్వహించి ఆ మార్కులను లిప్ యాప్ లో పంపించడం జరుగుతుందని చెప్పారు పిల్లలుకు సాధివిక ఆహారాన్ని ఇవ్వాలని చెప్పారు. పిల్లలు పాఠశాలకు సమయానికి వెళుతున్నార ఇంటికి సమయానికి చేరుతున్నారా లేదా అనే దానిపై ఈ 100 రోజులు తల్లిదండ్రులు పర్యవేక్షణ చెయ్యాలని చెప్పారు. సమయాన్ని వృదాకాకుండా చూడాలని చెప్పారు ప్రణాళిక ప్రకారం నడుచుకుని శతశాతం ఉత్తిర్ణిత సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పని చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంకలపల్లి శ్రీనివాసురావు పిల్లలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.